www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం 23 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 170 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 700 బిలియన్ డాలర్ల కుబేరుడిగా ఎలన్ మస్క్ రికార్డులు

ప్రపంచ బిలియనీర్ కొత్త రికార్డులను సృష్టిస్తున్నారు. ఇటీవలే ప్రపంచంలో 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తిగా నిలిచిన మస్క్, తాజాగా మరో చరిత్ర సృష్టించారు. 2018లో టెస్లా మస్క్‌కు ప్రకటించిన 55 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ విషయంలో డెలావేర్ సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఈ ఘనతను సాధించారు. దీంతో టెస్లా సీఈఓ చరిత్రలోనే 700 బిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న తొలి వ్యక్తి అయ్యారు. మన కరెన్సీలో దీన్ని లెక్కిస్తే రూ. 62.70 లక్షల కోట్లు. టెస్లా కంపెనీ వృద్ధిలో కీలకంగా నిలిచినందుకు కంపెనీ బోర్డు నిర్ణయించింది. కానీ, ఈ స్థాయి ప్యాకేజీపై ఓ వాటాదారు అభ్యంతరం వ్యక్తం చేశాడు.

# త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్



- 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్
- ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో అమలు
- వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్‌ను కలిగి ఉండాలి
- ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనన్న సీఈసీ




హైదరాబాద్

త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్‌వోలతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్‌లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎసఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల - మిగతా3లో



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- సుక్మా జిల్లాలో ఆయుధ కర్మాగారం ధ్వంసం
- అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్ర భగ్నం
- సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్
- ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం

## శబరిమలలో ఫుడ్ సేఫ్టీ డ్రైవ్



## శాస్త్రీయంగానే సాగిన డివిజన్ల పునర్విభజన





- అందరికీ సమానంగా 4 సేవలు
- జీహెచ్‌ఎంసీలో విలీనమైన 27 స్థానిక పట్టణ సంస్థలు
- శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలుపుకొని బృహత్ నగరంగా ఏర్పాటు
- పునర్విభజన శాస్త్రీయంగా జరిగిందని చెబుతున్న అధికారులు

## హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా హాజరు.. ఏకంగా రన్‌వేపై పరీక్ష

సోనియా, రాహుల్ గాంధీలకు

## ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ



కర్ణాటకలో సీఎం మార్పును


## డిసైడ్ చేసేది ఆయనే

- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి



## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

- దేశ అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే 'శాంతి' బిల్లు
- దీంతో అణు పురోగతికి ఆటంకంగా ఉన్నాయంటూ కేంద్రం భావిస్తోన్న పాత అణు చట్టాలు రెండూ రద్దయ్యాయి.
- ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు.



## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



- ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారు
- అధికారం పోయిందని అక్కసుతో హరీశ్ రావు మాట్లాడుతున్నారు
- హరీశ్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరు

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస

- మరో విద్యార్థి నేతపై కాల్పులు
- ఎన్‌సీపీ నేత మహమ్మద్ షిక్దర్ తలపై కాల్పులు
- ఉస్మాన్ హాదీ హత్య తర్వాత పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు
- ఫిబ్రవరి 2026 ఎన్నికల ముందు దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తత





హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది...

## ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

- కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్
- తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం
- కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టింది
- పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసింది
- తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది
- రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్.

పెద్దపల్లి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. - మిగతా3లో



# 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే సస్టైయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 'శాంతి' బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి. కొత్త చట్టం ప్రకారం.. ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం థోరియం వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం.. అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా.. ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ(గావీ వీశీఉఱ) చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేందుకు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా అన్నారు మోదీ.



# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఇప్పటికే ఆపరేషన్ కగార్‌తో కకావికలమైన మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతాబలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. దాంతో అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను భగ్నంచేశారు. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతాబలగాలు గుర్తించాయి. అందులో భారీ ఎత్తున ఉన్న ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రతాదళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం వారు పేల్చేశారు. 2026 మార్చి నెల ఆఖరులోపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు.



## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది...

# ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.



## హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా హాజరు..

## ఏకంగా రన్‌వేపై పరీక్ష

**భువనేశ్వర్:** హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. దీంతో అంత మందికి పరీక్ష నిర్వహించడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఏకంగా రన్‌వేపై వారికి రాత పరీక్ష నిర్వహించారు. (ాంఅంస్త్రు వ×ఘఎ ప్త్రవశ్రీస శీఅ ఖఊతీర్‌తీఊజూ) ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుమారు 200లోపు ఉన్న హోంగార్డుల పోస్టుల భర్తీకి అభ్యర్థులు అసాధారణ సంఖ్యలో దరఖాస్తు చేశారు. నియామక పరీక్ష కోసం 8,000 మందికిపైగా హాజరయ్యారు. కాగా, ఇంత భారీ సంఖ్యలో అభ్యర్థులకు పరీక్ష నిర్వహించడం పోలీస్ అధికారులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 16న ఉదయం వేళ ఏకంగా జమదర్‌పాలిలోని రన్‌వేపై అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. దీంతో ఆ రన్‌వే పొడవునా వేలాది మంది అభ్యర్థులు వరుసగా కూర్చొని పరీక్ష రాశారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు, భద్రత కోసం భారీగా పోలీస్ అధికారులు, సిబ్బందిని మోహరించారు. అలాగే అభ్యర్థుల పరీక్షను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు 187 హోంగార్డుల పోస్టుల భర్తీకి కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. అయితే ఉన్నత విద్యావంతులు వేల సంఖ్యలో దరఖాస్తు చేశారు. సంబల్‌పూర్ జిల్లాకు చెందిన గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ, ఎంబీఏ చదివినవారు, డిప్లొమా హోల్డర్లు, ఐటీఐ శిక్షణ పొందిన అభ్యర్థులు హోంగార్డు ఉద్యోగం కోసం పోటీ పడ్డారు.

## శబరిమలలో ఫుడ్ సేఫ్టీ డ్రైవ్



కేరళ శబరిమల సన్నిధానం పర్యవేక్షణకు అధికారులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. సన్నిధానం పరిసరాల్లోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుడ్ కాంప్లెక్స్‌లు ఇతర వ్యాపార సముదాయాలలో అధికారులు సేఫ్టీ డ్రైవ్ చేపట్టారు. పరిశుభ్రత లేకపోవడంతో పాటు సరైన నిబంధనలు పాటించిన వ్యాపార సముదాయాలకు జరిమానా విధించారు. అయ్యప్ప సన్నిధాన పవిత్రతను కాపాడడానికి దేవస్థానం బోర్టు కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇది వరకే శబరిమలలో ప్లాస్టిక్ వాడకంపై పూర్తిగా నిషేదం విధించారు. ఈ నేపథ్యంలో శబరిమలలోని హోటళ్లు, ఫుడ్‌కోర్టులు, ఇతర వ్యాపార సముదాయాలలో అధికారులు సేఫ్టీ డ్రైవ్ చేపట్టారు. పరిశుభ్రత లేకుండా నిబంధనలకు అనుగుణంగా లేని వాటిపై దాదాపు రూ. 98 వేల జరిమానా విధించారు. భక్తులు రద్దీని దృష్టిని ఉంచుకొని అధిక ధరలకు వస్తువుల అమ్మడం, సరైన పరిశుభ్రత పాటించకపోవడం తదితర అంశాలను ఆరా తీశారు. ఆహార పదార్థల ధరలను పట్టికలో పొందుపర్చాలని వాటిని ఎట్టి పరిస్థితుల్లో అధిక ధరలకు అమ్మకూడదని తెలిపారు. చలి తీవ్రత దృష్ట్యా భక్తులకు కచ్చితంగా వేడినీటినే సరఫరా చేయాలని కూల్ వాటర్ ఇవ్వకూడదని తెలిపారు. అదే విధంగా దేవస్థానం ఉద్యోగస్థుల పేరుతో మోసం చేసే వారిపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మో తీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్ప డినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటా దారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.


## అటవీ భూముల ఆక్రమణ..

## సుమోటో కేసుగా స్వీకరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** ఉత్తరాఖండ్‌లో భారీ స్థాయిలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆ అంశంపై దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు స్వీకరించింది. అటవీ భూముల్ని ఆక్రమిస్తుంటే, స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మూగ ప్రేక్షకుడిలా కూర్చున్నదని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. అటవీ భూముల ఆక్రమణ కేసును సుమోటోగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను విచారించింది. ఎంక్వైరీ కమిటీ వేసి, ఆ రిపోర్టును సమర్పించాలని ఉత్తరాఖండ్ చీఫ్ సెక్రటరీని ధర్మాసనం ఆదేశించింది. కండ్ల ముందే అటవీ భూమిని లాగేసుకుంటుంటే, ఉత్తరాఖండ్ అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండడం షాక్‌కు గురి చేస్తున్నదని, అందుకే దీన్ని సుమోటో కేసుగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ కన్జర్వేషన్ సెక్రటరీ నివేదిక ఇచ్చే వరకు థార్డ్ పార్టీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. నివాసిత ఇండ్ల మినహా ఖాళీ భూములను అటవీశాఖ తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. అనితా ఖండ్వాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు వాదనలు చేపట్టింది.

## కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే



కర్ణాటకలో ముఖ్యమంత్రి మా ర్పుపై కొనసాగుతున్న ఊహాగా నాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు. గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు. మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస

బంగ్లాదేశ్‌లో హింసాకాండ కొనసాగుతూనే ఉంది. ప్రముఖ విద్యార్థి నేత ఉస్మాన్ హాదీ హత్యోదంతం మరిచిపోక ముందే, అదే పార్టీకి చెందిన మరో నాయకుడిపై హత్యాయత్నం జరిగింది. సోమవారం ఉదయం ఖుల్నా నగరంలో నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నేత మహమ్మద్ మొతాలెబ్ షిక్దర్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఉదయం 11:45 గంటల సమయంలో దుండగులు షిక్దర్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్చడంతో బుల్లెట్ ఆయన తలలోకి దూసుకెళ్లింది. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని, చికిత్స అందిస్తున్నామని దర్యాప్తు అధికారి అనిమేష్ మోండల్ తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు వెల్లడించారు. గతవారం డిసెంబర్ 12న ఢాకాలో ఎన్‌సీపీకే చెందిన ప్రముఖ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీని ముసుగులు ధరించిన దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. భారత వ్యతిరేక వ్యాఖ్యలతో గుర్తింపు పొందిన హాదీ, మాజీ ప్రధాని షేక్ హసీనాను గద్దె దించడానికి కారణమైన విద్యార్థి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణం తర్వాత దేశవ్యాప్తంగా నిరసనలు, హింసాత్మక ఘటనలు చెలరేగాయి. ముఖ్యంగా మైనారిటీలపై దాడులు పెరిగాయి. గతేడాది జరిగిన భారీ విద్యార్థి నిరసనల నుంచి ఎన్‌సీపీ ఆవిర్భవించింది. 2026 ఫిబ్రవరిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్టీ పోటీ చేయనుంది. ఈ నేపథ్యంలో వరుసగా విద్యార్థి నేతలపై జరుగుతున్న దాడులు దేశంలో తీవ్ర రాజకీయ అస్థిరతకు, ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

# శాస్త్రీయంగానే సాగిన డివిజన్ల పునర్విభజన

ఇప్పుడు హైదరాబాద్ మహా నగరం చాలా పెద్ద సామ్రాజ్యంగా మారనుంది. 27 పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో 2000 చ.కి.మీ విస్తీర్ణంతో ఉండనుంది. గ్రేటర్ నగరం శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలుపుకొని బృహత్ నగరంగా మారింది. 150 వార్డులు కాస్త 300కి పెరిగాయి. దీని వెనుక శాస్త్రీయ కసరత్తు జరిగిందని అధికారులు చెబుతున్నారు.

సమాన ప్రాతినిధ్యం : ప్రతి వార్డులో జనాభా సుమారుగా ఉండేలా పునర్విభజన చేశారు. ఇప్పటివరకు కొన్ని వార్డుల్లో కార్పొరేటర్లు ఎక్కువ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మరికొన్ని తక్కువగా ఉండేవి. ఇప్పుడు సమాన ప్రాతినిధ్యం ఏర్పడింది.

**సేవలు మెరుగు**

ఒక కాలనీ రెండు డివిజన్లలో ఉండేది. ప్రస్తుతం సహజ సరిహద్దులు అంటే రహదారి, నాలాలు, చెరువుల ఆధారంగానే నిర్ధారించేవారు. ఫలితంగా సేవలు అనేవి మెరుగుపడతాయి.

**ప్రణాళిక సులువు**

జనాభా ఆధారిత డివిజన్ల పునర్విభజనతో మౌలిక సదుపాయాల ప్రణాళిక వాస్తవికంగా ఉంటుంది. రహదారి విస్తీర్ణం, డ్రైనేజీ సామర్థ్యం, నీటి, గృహ నిర్మాణ అవసరాలను ముందుగానే అంచనా వేయవచ్చు.

**విలీన ప్రాంతాల ఏకీకరణ**

జీహెచ్ఎంసీతో సమానంగా విలీన ప్రాంతాలు ఏకరీతి సేవలు పొందుతాయి. ఐటీ కారిడార్లు, ఎయిర్‌పోర్టు జోన్లు, ఓఆర్ఆర్ ప్రాంతాల్లో ఏకీకృత అభివృద్ధి అనేది సాధ్యం అవుతుంది.

**ఉదాహరణకు :**

కోర్ డివిజన్లలో అమీర్‌పేట, కూకట్‌పల్లిలో వాణిజ్య, నివాస, అధిక వలసలు ఉండే ప్రాంతాలు. ఇక్కడ డివిజన్ల పునర్విభజనతో జనాభా భారాన్ని విభజిస్తుంది. మొబిలిటీ ప్రణాళిక మెరుగు అవుతుంది.ఓఆర్ఆర్ ప్రభావిత ప్రాంతాలైన నిజాంపేట, మణికొండ, తెల్లాపూర్‌లో ఆకాశహర్మ్యాలు, పెరుగుతున్న పౌర అవసరాలకు అనుగుణంగా డివిజన్ల విభజన ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ వేగవంతమైన మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యం అవుతుందని అంటున్నారు.

దమ్మాయిగూడలో ఎక్కువ వార్డులు ఉండేవి. ఇప్పుడు డివిజన్ల విభజనతో తక్కువ డివిజన్లతో పరిపాలన సౌలభ్యం ఏర్పడుతుంది.




"హైదరాబాద్‌ను మరింత సమర్థవంతమైన మహానగరంగా తీర్చిదిద్దుతుంది. అనియంత్రిత అభివృద్ధి తగ్గి, పర్యావరణ హిత, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తుంది. అందుకు పునర్విభజన దోహదం చేస్తుంది. ఇప్పటికీ స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించాం. ప్రజాభిప్రాయం మేరకు పలు సవరణలు చేశాం. ఒకటి రెండు రోజుల్లోనే తుది నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది." – ఆర్వీ కర్ణన్, కమిషనర్, జీహెచ్ఎంసీ

**జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు**

హైదరాబాద్ మహానగరం బృహత్ నగరంగా ఆవిష్కృతం అయిందన విషయం తెలిసిందే. ఈ జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే పూర్తి చేసింది. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో హైదరాబాద్ మహానగర సరిహద్దులు అనేవి ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాయి. ఈ విస్తరణ ప్రణాళికకు నవంబరు 25న మంత్రివర్గం ఆమోదించగా, డిసెంబరు 1న జీహెచ్ఎంసీ చట్టం చేయగా, తెలంగాణ పురపాలక చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదముద్ర వేయడం వంటి పనులు వెనువెంటనే జరిగిపోయాయి. దీంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు డిసెంబరు 2 నుంచే 27 పట్టణ స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనమైనట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**అప్పుడు అసలేం జరిగింది**

హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపాలిటీల విలీనంతో 1955లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్(ఎంసీహెచ్)ను ఏర్పాటు చేశారు. తర్వాత రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలోని ఎల్బీనగర్, ఉప్పల్, గడ్డి అన్నారం, మల్కాజిగిరి, కాప్రా, అల్వాల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, రాజేంద్రనగర్, రామచంద్రాపురం మున్సిపాలిటీలను, పలు గ్రామాలను ఎంసీహెచ్‌లో విలీనం చేశారు. ఆ విలీనం తర్వాత 2007లో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మళ్లీ 2025లో జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేస్తున్నారు. దీంతో హైదరాబాద్ మహానగర విస్తీర్ణం 900 చ.కి.మీ నుంచి 2000 చ.కి.మీ.లకు పెరిగింది.

# పంజా విసురుతున్న చలి
# డేంజర్‌లో హైదరాబాద్ ఎయిర్

**హైదరాబాద్ :** తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. అయితే, తెలంగాణలోని మమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. హైదరాబాద్ నగరంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరింది.దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాలకు ముప్పుగా మారిన వాయు కాలుష్యం తాజాగా.. హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టింది. భాగ్యనగర వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 255కు చేరుకుని ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా బాలానగర్, సనత్ నగర్, జీడిమెట్ల, మల్లాపూర్ వంటి పారిశ్రామిక, రద్దీ ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా ఉంది. శీతాకాలపు పొగమంచుకు తోడు వాహనాల ఉద్గారాలు, చెత్త దహనం వల్ల గాలిలో సూక్ష్మ ధూళి కణాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సైనసైటిస్, డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో వ్యాయామాలకు దూరంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాత్రిపూట రాష్ట్ర వ్యాప్తంగా 4.5 నుంచి 11.12 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో ఉదయం 8గంటల తరువాతే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు.సంగారెడ్డి జిల్లాల్లో పదేళ్ల రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలోని కోహిర్ లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5డిగ్రీలు నమోదైంది. గతేడాది ఇదే సమయంలో 17.8డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 4.8డిగ్రీలు నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ పదేళ్లలోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట మినహా మిగిలిన జిల్లాల్లో 10డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాల్లోనూ 11.2 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రి, ఉదయం వేళ్లలో బయటకు రావొద్దని వైద్య నిపుణులు సూచించారు.



# రోడ్డు పక్కన గాయపడిన ప్రాణానికి ఊపిరి పోసిన ఎమ్మెల్యే

**మరోసారి మానవత్వం చాటుకున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు**

**అంబులెన్స్ రాకపోవడంతో స్వయంగా తన కారులోనే ఆస్పత్రికి తరలింపు**

**ఎమ్మెల్యే స్పందనపై సర్వత్రా ప్రశంసల వెల్లువ**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ప్రజాప్రతినిధి అంటే అధికారమే కాదు, అవసరమైన వేళ మానవత్వం చూపించడమే అసలైన సేవ అనే విషయాన్ని మరోసారి నిరూపించారు పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు తన కళ్లెదుటే జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి 'మనకెందుకు' అని నిర్లక్ష్యంగా ముందుకు సాగకుండా, చలించిపోయి మానవతా దృక్పథంతో స్పందించారు. కొయ్యూరు మండలం డౌనూరు ఘాట్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వెంటనే తన కారులోనే డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాణరక్షణకు తోడ్పడ్డారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోయినా వెనకడుగు వేయని ఎమ్మెల్యే వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం జాజులపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెంటనే తన వాహనాన్ని ఆపారు. కారు దిగిన వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి, పరిస్థితిని అర్థం చేసుకున్నారు. అక్కడి నుంచే 108 అంబులెన్స్‌తో పాటు స్థానిక అంబులెన్స్‌లకు ఫోన్ చేసినప్పటికీ ఏ వాహనం అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం జరగకుండా తక్షణ నిర్ణయం తీసుకున్నారు. గాయపడిన వ్యక్తికి ప్రాథమిక సపర్యలు చేయించి, తానే స్వయంగా తన కారులో ఎక్కించి ఆస్పత్రికి తరలించారు. వైద్య సిబ్బందికి స్పష్టమైన సూచనలు డౌనూరు పీహెచ్‌సీకి చేరుకున్న వెంటనే క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మానవీయంగా వ్యవహరించారు. ప్రజల్లో హర్షం ఎమ్మెల్యే తీరుపై ప్రశంసల వెల్లువ ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు, ప్రయాణికులు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.ద"అధికారంలో ఉన్నప్పటికీ అహంకారం లేకుండా, సాధారణ మనిషిలా స్పందించిన తీరు అభినందనీయం" అంటూ పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడిగా, అవసరమైన వేళ ప్రాణాపాయం నుంచి ఒక వ్యక్తిని కాపాడిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మానవత్వం మరోసారి ప్రజల మనసులు గెలుచుకుంది.

## కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలే

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సోమవారం పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

**హరీశ్‌రావు పేరు మార్చుకో..**

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

**ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..**

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్

-మొదటిపేజీ తరువాయి



మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు" అని వివరించారు. "తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్?ఐఆర్? ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్?వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" – జ్ఞానేశ్? కుమార్, సీఈసీ

తెలంగాణలోని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు, ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బందికి సంబంధించిన అంశాలను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్? రెడ్డి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్‌కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు.

**ఆధార్ కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు**

ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

**బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు**

ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్?ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్? కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్? కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనని సీఈసీ వివరించారు.

**65 లక్షల మంది పేర్లను తొలగింపు**

ఎలక్షన్ కమిషన్ బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సమక్షంలో బావుసాయిపేట గ్రామపంచాయితీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఈనెల మొదటి విడతలో డిసెంబర్ 11వ తేదీన జరిగిన ఎన్నికల్లో బావుసాయిపేట గ్రామ సర్పంచిగా షేక్ ఫిరోజ్ పాషా మరియు ఉపసర్పంచిగా తిక్కల నవీన్ అలాగే 1వ వార్డు సభ్యులు ఊరడి రమేష్, 2వ వార్డు ఆరె సుజాత, 3వ వార్డు తిక్కల జ్యోతి, 5వ వార్డు మారుపాక సునీత, 6వ వార్డు దువ్వల అక్షయ్, 7వ వార్డు బైరగోని నందయ్య గౌడ్, 8వ వార్డు ముష్కం గంగాధర్, 9వ వార్డు నక్క ఎల్లయ్య, 10వ వార్డు గంట కొమరవ్వ వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా బావుసాయిపేట గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం శ్రీయుత గౌరవనీయులైన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఊరి ప్రజలతో



మమేకమై గ్రామంలో అన్ని రకాల గ్రామ అవసరాలను తీరుస్తూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు తమకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించి నందుకు పూరి అభ్యున్నతికి పాటుపడాలని అందుకు తమవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు అన్ని పార్టీల కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ సేవకుడిగా పనిచేస్త



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** జగదేవపూర్ మండలంలోని బిజీ వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజీ వెంకటాపూర్ గ్రామ ప్రజలు నా మీద నమ్మకం తో నన్ను గెలిపించారు అలాగే నా గెలుపులో భాగ స్వామ్యం ఐన గ్రామ ప్రజలకు ఏళ్ల వేళలా అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించి ఇంకా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాను. గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం బిజీ వెంకటాపూర్ గ్రామంలో ఉన్న గవర్నమెంటల్ పాఠశాలలో టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఏర్పాటు చేసిన బొద్దు నాయక్ ఆహ్వానం మేరకు వెళ్లి తదనంతరం పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి ఇబ్బంది కరంగా ఉండడం చూసి కుర్చీలు లేవని తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి పాఠశాలలో పది కుర్చీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోకల బాబు, వార్డు మెంబర్స్ బాలరాజు,సుధాకర్, యాదగిరి,రవి,కనకమ్మ,బాలమణి, మాధవి,గ్రామస్తులు పాల్గొన్నారు

## అనంతసాగర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

గ్రామ సర్పంచ్ క్యాసారం కుమార్

గజ్వేల్ నియోజకవర్గం:22 డిసెంబర్ 2025




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** జగదేవపూర్ మండలంలోని అనంత సాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన క్యాసరం కుమార్ ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామ ప్రజలు నా మీద నమ్మకం తో నన్ను గెలిపించారు అలాగే నా గెలుపులో భాగ స్వామ్యం ఐన గ్రామ ప్రజలకు ఏళ్ల వేళలా అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు గ్రామంలోని దుర్గమ్మ దేవాలయ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు కనకయ్య, వార్డ్ మెంబర్స్ మాసానిపల్లి గణేష్, దండు అనూష, క్యాసారం నవనీత, క్యాసారం కనక లక్ష్మి, గంపల అనూష, నాగభూషణం, క్యాసారం నరసింహులు గ్రామస్తులు పాల్గొన్నారు

## చక్కటి ప్రభాకర్ యాదవ్..చక్కని నిర్ణయం..

మాట ఇచ్చాడు.. నిలబెట్టుకున్నాడు..

సర్పంచ్ గా ఓడిన ఇచ్చిన హామీ నెరవేర్చాడు..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థి ప్రజలకు ఇచ్చినా హామీని నెరవేర్చారు..ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చక్కటి ప్రభాకర్ యాదవ్ పోటీ చేశారు. తనను గెలిపిస్తే పశువుల మంద వద్ద బోరు వేయిస్తానని హామీనిచ్చారు. ఎన్నికల్లో తన అదృష్టన్ని పరీక్షించుకునే క్రమంలో ఓటమి పాలైనప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. నాడు ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్థులకు ఇచ్చిన మాట ప్రకారం గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నేడు పశువుల మందలో బోరు వేయించి ఇచ్చిన హామీ నెరవేర్చుకొని ప్రజల మన్ననలు పొందారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థులు తనకు అండగా నిలబడుతారని నమ్మి ఎంతో ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగిన ప్రభాకర్ ను అనుకోని ఓటమి పలకరించింది. ప్రజలకు చేరువ అవ్వాలనే తపనను దూరం చేయలేకపోపోయింది. గ్రామస్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కార మార్గాల వైపు అడుగులు వేస్తూ చక్కనైన నిర్ణయలతో గ్రామస్థులతో శభాష్ అనిపించుకున్నాడు.ఇచ్చిన మాట ప్రకారం బోర్ వేయించడం పట్ల బూర్గుల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.. చూడాలి మరి భవిష్యత్లో ప్రభాకర్ ఇంకా ఎలాంటి సేవ కార్యక్రమాలు చెప్పడతారు, గ్రామభివృద్ధిలో గ్రామస్థులకు ఎలాంటి తోడ్పాటును అందిస్తారు వేచి



చూద్దాం...

## బయ్యారం గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి,నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామ సర్పంచ్ మైస కళ్యాణి ప్రశాంత్, ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ప్రశాంత్ , ప్రవీణ్, స్వామి, సురేందర్ శారదా, ప్రియాంక గణేష్, భవాని, ఆరోగ్యమ్మ, మరియు బయ్యారం పెద్దలు పిసిసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పెంటయ్య, పాపిరెడ్డి, దయానంద రెడ్డి, అనిల్ రెడ్డి, బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారె,డ్డి స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, ఆత్మ కమిటీ డైరెక్టర సయ్యద్ బాబా, సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలి తీర్చినా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష మహా అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజుమాట్లాడుతూ జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ ఓరుగంటి ఉష జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుప్రతి ఒక్కరూ సామాజిక సేవా కుటుంబాలకు నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలిచేందుకు మీ మీ గ్రామ స్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రజలు యువత ఒకే తాటిపై వచ్చి కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలువాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, నరసింహారావు, మద్దెల కార్తీక్, ఎండి యాకూబ్,గుర్రం అనిల్, ఎండి అఫ్రోజ్, ఉల్లెంగుల మనీ, కొయ్యడ నాని, తేజ, దేవేందర్, బంటి, తదితరులు పాల్గొన్నారు గౌరవ పత్రిక విలేకరులకు ఏమనగా మీరు రాసే ప్రతి అక్షరం వందమందికి ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు అవుతారు ప్రతి ఒక్కరు కార్యక్రమానికి తెలిపారని కోరుతూ మీ జనగామ అమ్మ ఫౌండేషన్

## పాపిరెడ్డిగూడలో ఘనంగా ప్రమాణస్వీకారోత్సవం..

నూతన ప్రజాప్రతినిధులకు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభినందనలు..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కేశంపేట్ మండల్ పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ (డిప్యూటీ సర్పంచ్) తాండ్ర జ్యోతి తో పాటు గ్రామంలోని వార్డ్ మెంబర్ లందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమిష్టి కృషితో పనిచేసి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె సూచించారు. మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య భావనను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలతో గ్రామ పాలన కొనసాగించాలని కోరారు.



త్రికరణశుద్ధితోమనసా, వాచా, కర్మణాగ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తే పాపిరెడ్డిగూడ గ్రామం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, విద్య, ఆరోగ్యం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతన పాలకవర్గానికి ఆమె సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అంతా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది..

## సింగన్నగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

గ్రామ సర్పంచ్ కంచనపల్లి నాగరాణి స్వామి గౌడ్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని సింగన్న గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కంచనపల్లి నాగరాణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగన్నగూడ గ్రామ ప్రజలు నా మీద నమ్మకం తో నన్ను గెలిపించారు అలాగే నా గెలుపులో భాగ స్వామ్యం ఐన గ్రామ ప్రజలకు ఏళ్ల వేళలా రుణపడి ఉంటానని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## సెయింట్ మేరీస్ లో ఘనంగా గణిత దినోత్సవం

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో భారతదేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత కృత్యాలు , డ్రామాలు , శ్రీనివాసా రామానుజన్ జీవిత చరిత్ర పై వేసిన స్కిట్, గణిత పాటలు , గణిత క్విజ్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, క్రాంతి, ప్రమీల, సంపత్, నర్మద, శైలజ, రమేష్ రెడ్డి, హరిత, వాణిశ్రీ, మాధవి, కమల, తస్లీమా, రేణుక పాల్గొన్నారు.




## తాగేందుకు భార్య డబ్బులివ్వలేదని..

రైలు కిందపడి వ్యక్తి మృతి.

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** భార్య తాగేందుకు డబ్బులివ్వ లేదని రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాద్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. షాద్ నగర్ రైల్వే స్టేషన్ మాస్టర్ రాహుల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ మండలం అమీన్పూర్ కాలనీకి చెందిన మొహమ్మద్ జాంగిర్(39) వయస్సు, తండ్రి పేరు కాజా, గత ఆరు సంవత్సరాల నుండి షాద్ నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో అద్దెకు గది తీసుకుని భార్య తో నివాసం ఉంటున్నాడు. ఇతను పెయింట్ వర్క్



చేస్తూ వచ్చిన డబ్బులతో తాగి,తిరిగే వాడని,రోజులాగే గత తెల్లవారుజామున అనగా సోమవారం తన భార్య తాగడానికి డబ్బులు ఇవ్వలేదని మనస్థాపం చెంది, క్షణికావేశంలో చటాన్ పల్లి రైల్వే గేట్ సమీపంలో భార్య వద్దని చెబుతున్న వినకుండా రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు.షాద్ నగర్ రైల్వే స్టేషన్ మాస్టర్ రాహుల్ కుమార్ ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది..

# నేనున్నానని మీకేం కాదనీ..

కొత్త సర్పంచులకు ఎమ్మెల్యే "శంకరుడి" అభయం

ప్రమాణ స్వీకారం పండుగలా...

కొలువుదీరిన కొత్త సర్పంచులు

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన "ఎమ్మెల్యే శంకర్"

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** సుమారు రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గాల రాకతో కొత్త కళ వచ్చింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామపంచాయతీలలో సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేశారు. 153 గ్రామపంచాయతీలలో 83 మంది పురుషులు సర్పంచులు ఉండగా 70 మంది మహిళలు సర్పంచులుగా ఎంపికయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరి గూడ మండలాలలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలను సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇన్నాళ్లూ పాలకవర్గాలు లేక నిర్వహణ కరువైన కార్యాలయాలకు బూజు దులిపి, రంగులు వేసి తుది మెరుగులు దిద్దారు. తమ గ్రామాలకు కొత్త సర్పంచ్ రాబోతుండడంతో అటు ప్రజల్లోనూ, ఇటు నూతన ప్రజాప్రతినిధుల్లోనూ ఉత్సాహం నెలకొన్నది. ఈ ప్రమాణ స్వీకారంతో పల్లెల్లో మళ్లీ ప్రజాపాలన మొదలై నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఊపందుకుంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలను కొన్నింటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం సందర్శించారు. గూడూరులో సర్పంచ్ దయానందం, నందిగామ మండల కేంద్రంలో కొమ్ము కృష్ణ, తాళ్ల గూడెంలో జరిగిన ఆయా గ్రామ పంచాయతీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సర్పంచులకు శుభాభినందనలు తెలియజేశారు. తమ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దశలో పయనించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ



ఇచ్చారు. ప్రమాణ స్వీకారం పండుగలా... తమ తొలి ప్రమాణ స్వీకారాన్ని పండుగలా నిర్వహించుకోవాలని నూతన ప్రజాప్రతినిధులు నిర్ణయించుకున్నారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు ప్రత్యేక ఆహ్వాన పత్రాలు పంపి మరీ పిలుచుకుంటున్నారు. ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం గ్రామాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొన్నది..

# నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోండి

లిపి జి ఆర్ ఎస్ నందు ఐటిడి పిఓ కు ఫిర్యాదు

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం.** సోమవారం నాడు రంపచోడవరం ఐటీడీఏ పి జి ఆర్ ఎస్ నందు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి డివిజన్లోని పలు ప్రాంతంలో గల నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు పై మరియు ఆదివాసుల భూములు కబ్జాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిన పలు దరఖాస్తులు బుట్టదాకలవుతున్నాయని పక్క ఆధారాలతోటి ఫిర్యాదు చేసిన దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న అక్రమ కట్టడంపై ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని ఆయన పిఓ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా అడ్డతీగల మండలంలో ఆదివాసి సెటిల్మెంట్ భూములను నాన్ ట్రైబల్స్ కబ్జా చేసి అసలైన ఆదివాసిభూ వారసులను భూములలోకి రాకుండా చూస్తున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది. వీటన్నిటి పై సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రాజెక్ట్ అధికారి వారిని కోరడం జరిగింది . అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఎల్ టి ఆర్ చట్టం నీరుగారి పోతుందని, పంచాయతీ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ చట్టాల యొక్క ఉద్దేశం పక్కదారి పడుతుందని, ఆదివాసి చట్టాలను నాన్ ట్రైబల్స్ కి చుట్టాలుగా మార్చేస్తున్నారు ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. 1/70 చట్టం అనేది ఐదో షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలకు రక్షణ కవచం, అటువంటి గుండెకాయ లాంటి చట్టాన్ని రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన ఆదివాసీల భూ హక్కులు నాన్ ట్రైబల్స్ దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఏజెన్సీలో రెవెన్యూ, పంచాయతీ వ్యవస్థని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, మరియు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, మంత్రివర్యులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని , ఏజెన్సీలో పీసా పటిష్టంగా



అమలు చేయాలని, నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆదివాసి భూ అక్రమాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు కుంజ శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# ప్రజాపోరాటాలతోనే గ్రామాల అభివృద్ధి

**సామాన్యుడి అస్త్రం జనగామ** కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరుచాలి సిపిఎం చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చిల్పూర్ మండలంలోని కృష్ణజిగూడెం గ్రామంలో ఈరోజున నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గ్రామంలో సిపిఎం పార్టీ రెండు వార్డులు గెలుపొంది ఉపసర్పంచ్ గా గద్ద కోమల గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి పోలు సంపత్ అధ్యక్షుతన గ్రామ లో జెండా ఆవిష్కరణ చేసి గెలిచినా వార్డు సభ్యుడు ఊరడి బుచ్చిరాజ్, ఉపసర్పంచ్ గద్ద కోమలను ర్యాలీగా గ్రామపంచాయతీ వద్దకు తీసుకెళ్లి ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి జరుగాలంటే కమ్యూనిస్ట్ లతోనే అది ప్రజాపోరాలతోనే సాధ్యం గత రెండు సంవత్సరాలనుండి అధికారుల పాలనతో గ్రామాలు అభివృద్ధి కుంటుబడి పోయాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అడుగులోనే ఉన్నాయి. రెండు సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. గత పంచాయతీ అభివృద్ధి బిల్లులు చెల్లించడం లేక మాజీ సర్పంచ్ లు అనేక అవస్థలుపడుతున్నారు. ఈ కొత్తగాఏర్పడిన పాలకమండలికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి కొత్త సంవత్సరం నుండి గ్రామ అభివృద్ధికి సరిపోను బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలనీ లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల లోని గ్రామాల ప్రజలను సమీకరించి ప్రజాపోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఊరడి బుచ్చిరాజ్, గద్ద కుమార్, సాదం శ్రీనివాస్, ఊరడి రవి, నారబోయన బిక్షపతి, ఊరడి లింగయ్య, సాదం రాజు, పోలు శ్రీనివాస్, సాదం (గోటాల) రాజు, ఉరడి మల్లయ్య, సాదం



రామరాజు,మాజీ వార్డు మెంబర్ పోలు స్వరూప, ఊరడి నిర్మల, ముడిక బీమయ్య,

# వంగపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం అట్టహాసంగా గ్రామ ప్రజల మధ్య ప్రమాణ స్వీకారం

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది.వంగపల్లి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ మరియు పంచాయతీ సెక్రటరీ విద్య సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌గా నాకిర్త రాజు, ఉపసర్పంచ్‌గా చిలివేరి పద్మ బాధ్యతలు స్వీకరించగా, వార్డు సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలక వర్గానికి శు భాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ నాకిర్త రాజు మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల



నిర్మాణం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తాం" అని తెలిపారు. అలాగే ఇచ్చిన హామీలలో ఆడపిల్ల పుడితే 5116 అందజేస్తామని ఈ రోజునుండి అది అమలు అవుతుందని తెలిపారు ఉపసర్పంచ్ చిలివేరి పద్మ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పిల్లల విద్య,



ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. వార్డు సభ్యులు కూడా తమ తమ వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలతో నిత్య సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పాలకవర్గం ప్రజల మధ్య సమన్వయం అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

## గ్రామ అభివృద్ధి చేస్తాం గ్రామ ప్రజలు సహకారంగా ఉండాలి

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం సొంత డబ్బులతో ప్రతీ కుటుంబానికి

రెండు లక్షల బీమా అమలు చేసిన సావెల్ నూతన సర్పంచ్



**సామాన్యుడి అస్త్రం బాల్కొండ:** మెండోరా మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గాలు అధికారుల పర్యవేక్షణలో కొలువుదీరాయి. అందులో భాగంగా సావెల్ గ్రామంలో సోమవారం ఉదయం గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకముందు అధికారుల సమక్షంలో నూతన పాలకవర్గం సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. నూతన సర్పంచ్ కంచు శ్యామల ముత్యం సభా ముఖంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకారంగా ఉండాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన ప్రకారం ప్రతీ కుటుంబానికి రెండు లక్షల రూపాయల జీవిత భీమా అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి నూతన సర్పంచ్ కు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు , నూతన పాలకవర్గం సభ్యులు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ హైస్కూల్ లో మ్యాథమాటిక్స్ డే ఘనంగా నిర్వహించారు




**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ ఆదర్శ హైస్కూల్ ఇంగ్లిష్ మీడియం నేషనల్ మ్యాథమాటిక్స్ డే ఘనంగా జరిగింది విద్యార్థినీ, విద్యార్థులు గణిత శాస్త్ర సూత్రాలను, చార్పులను చక్కగా ప్రదర్శించినారు, గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులు ్యర్థులు ఉపన్యాసములు ఇచ్చినారు. పాఠశాల ప్రిన్సిపాల్ పిన్నింటి స్వాతి ఉపేందర్ రెడ్డి కరెస్పాండెంట్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవము ఘనంగా నిర్వహించ బడినది. ఉపాధ్యాయ బృందము విద్యార్థులకు సందేశము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము బాల బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైష్ణవి స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ




**సామాన్యుడి అస్త్రం జనగామ** వైష్ణవి స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ వైష్ణవి స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చైర్మన్ శ్రీధర్ సర్ మరియు శ్రీ విద్య మేడం మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల కో-ఆర్డినేటర్ శివకోటేశ్వర రావు మరియు ప్రిన్సిపాల్ సురేంద్రనాథ్ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సి-బ్యాచ్ ఇన్‌ఛార్జ్ సాధన మేడం, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సమీర మేడం, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సానా మేడం విద్యార్థులను ఉత్సాహపరిచి, కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు. గణితంలో విద్యార్థుల తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల సమిష్టి సహకారం మరియు యాజమాన్య ప్రోత్సాహంతో జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన విద్యార్థులకు

**సామాన్యుడి అస్త్రం జనగామ** అభినందించిన సుగుణాకర్ రాజు సార్ ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న బానోతు రుద్ర 60 65 కిలోల బరువు విభాగంలో వెండి పతకం, సీ హెచ్. అనూష 45 48 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారు. జనగాం జిల్లాకు క్రీడారంగంలో మంచి గుర్తింపును తీసుకురావడంతో పాటు, యువతకు ప్రేరణగా నిలిచాయి. ఈ సందర్భంగా





పతక విజేతలను డా. సుగుణాకర్ రాజు అభినందించగా, విద్యార్థులకు కఠిన శిక్షణ అందించిన మాస్టర్ అబ్బాస్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోతిరెడ్డి పేట గ్రామ సర్పంచిగా మంతెన సుమలత బాధ్యతలు స్వీకారం

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. గ్రామ సర్పంచిగా మంతెన సుమలత, ఉప సర్పంచిగా బొల్లె వేణి అజయ్ ప్రమాణ స్వీకారం చేయగా, వార్డు సభ్యులుగా ఎడ్ల కుమార్, ఎలుకపెల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, దేవు నూరి లక్ష్మి, గుజ్జుల శ్రీకాంత్, చింతరాజు కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి, చెన్నోజు స్వరూప నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన పాలకవర్గం గ్రామంలో నిర్మాణ దశలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇన్నాళ్లుగా ఆగిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని సర్పంచ్ మంతెన సుమలత తెలిపారు. గ్రామాభివృద్ధికి తొలి అడుగుగా పంచాయతీ భవనాన్ని పూర్తి చేయడం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ అభివృద్ధిపై స్పందించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు దేవు నూరి కిరణ్, ప్రధాన కార్యదర్శి కంకణాల పరుశరాములు, మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, మాజీ ఎంపీటీసీలు నరుకుడు సామెల్, మంతెన శ్రీనివాస్, దేవు నూరి బాబు, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవు నూరి రవీందర్తో పాటు గుళ్ళ శ్రీనివాస్, మామిడి రమేష్, బైరెడ్డి సంపత్ రెడ్డి, గోలి రంగారెడ్డి, పొడి శెట్టి రాజ్ కుమార్, కొండూరి కిరణ్, మేకల ప్రసన్న కుమార్ రెడ్డి, కొండూరి ప్రదీప్, చందుపట్ల రాజమౌళి, కంకణాల కనకయ్య, ఎడ్ల సుమన్, చింత స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని నూతన పాలకవర్గాన్ని కోరారు. అలాగే పోతిరెడ్డి పేట గ్రామాన్ని



జిల్లాలోనే ఒక ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలనే ఆకాంక్షతో సర్పంచ్, వార్డు సభ్యులు నిరంతరం శ్రమించాలని సూచించారు. నూతన పాలకవర్గం కూడా గ్రామ ప్రజల సహకారంతో అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.

# బింపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**సర్పంచ్‌గా వాసలా శ్రీనివాస్, ఉప సర్పంచ్‌గా మునిగే రాజు బాధ్యతల స్వీకారం**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కమలాపూర్ మండలం బింపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ రోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. బింపల్లి గ్రామ సర్పంచ్‌గా వాసలా శ్రీనివాస్, ఉప సర్పంచ్‌గా మునిగే రాజు గ్రామ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కూడా తమ పదవులపై ప్రమాణ స్వీకారం చేసి గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. సర్పంచ్ వాసలా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప సర్పంచ్ మునిగే రాజు మాట్లాడుతూ సర్పంచ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామ ఐక్యత, శాంతి భద్రతలు కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో సుస్థిర అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తూ పలువురు అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేసి బింపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని నూతన పాలకవర్గం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.





# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించిన కల్పన నాగరాజు గౌడ్ దంపతులు

**అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి**

**గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కల్పనా నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి నర్సారెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలని దేవునిపై భక్తి కలిగి ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించడానికి భక్తులు పోటీ పడతారని ఈ అదృష్టం కల్పన నాగరాజు గౌడ్ లకు దక్కడం వారి అదృష్టం అని అన్నారు. ఎంతో నియమ నిష్ఠలతో, మండల దీక్ష పాటు అయ్యప్ప మాల వేసుకుంటారని అన్నారు. అయ్యప్ప స్వామి అనుగ్రహం ప్రజలకు అందరికీ ఉండి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అయ్యప్ప స్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి, మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ , కాంగ్రెస్ నాయకులు,



గురుస్వాములు,స్వామి గౌడ్,స్వామి,ప్రభాకర్ ,స్వామి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ని సన్మానించిన అమృత హస్తం చారిటీబుల్ ట్రస్టు సభ్యులు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఏనిక శ్వేత ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. అనంతరం చాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అమృత హస్తం చారిటీబుల్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయ, సహకారాలు చేయాలనే ఉద్యేశం తో స్నేహితులు అందరం కలిసి అమృత హస్తం చారిటీబుల్ ట్రస్టు ప్రారంభించాము అని, కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు దూరంగా సేవాభావంతో ముందుకు వెళు తున్నామని కూనవరం గ్రామ పంచాయతీ లో కూడా చాలా నిరుపేద కుటుంబాలకు అమృత హస్తం చారిటీబుల్ ట్రస్ట్ ద్వారా సహాయాలు అందించామని నూతనంగా శ్వేత కు వివరించి భవిష్యత్తులో చెయ్యబోయే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతనంగా కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన ఏనిక శ్వేత మాట్లాడుతూ నేను ప్రజలకు సేవ చేయాలనే తపనతో సర్పంచుగా పోటీ చేశానని గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా ఎన్నికయ్యానని అటువంటి కూనవరం గ్రామ ప్రజలకు



మీ అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవ చేయాలనుకుంటే నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏనిక శ్వేత, కూనవరం కాంగ్రెస్ యువ నాయకుడు ఏనిక బాలకృష్ణ, అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దాట్ల సూర్య నారాయణ రాజు (వంశీ), ఉపేందర్, ముసలి శ్రీను, వల్లభనేని రమణ, మడకం రమేష్, ప్రవీణ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల గ్రామ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం




**సామాన్యుడి అస్త్రం జనగామ** నెల్లుట్ల గ్రామ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం మహొత్సవంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాజీ జన్నతుల సుధీర్ రెడ్డి సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య మైసయ్య మైనార్టీ నాయకులు ఆజామ్ రియాజ్ అక్బర్ ఇమ్రాన్ సుధాకర్ వార్డ్ సభ్యులు వంగ సతీష్ కత్తి శ్రీవాణి నల్ల విల్సన్ బండారి మమత గౌరిగ సాయిలు తాండ్ర యాకూబ్ కత్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## శనిగరం గ్రామ సర్పంచ్ గా కొత్తపల్లి రాజు గ్రామ ప్రజల మధ్య ప్రమాణ స్వీకారం




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది.శనిగరం స్పెషల్ ఆఫీసర్ మధు మరియు పంచాయతీ సెక్రటరీ ప్రవళిక ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌గా కొత్తపల్లి రాజు, ఉపసర్పంచ్‌గా భరత్ బాధ్యతలు స్వీకరించగా, వార్డు సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ కొత్తపల్లి రాజు మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తాం” అని తెలిపారు. ఉపసర్పంచ్ భరత్ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. వార్డు సభ్యులు కూడా తమ తమ వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలతో నిత్య సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పాలకవర్గం ప్రజల మధ్య సమన్వయం అవసరమని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు.

## ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, వార్డుమెంబర్ లకు హార్ధిక శుభాకాంక్షలు



**సామాన్యుడి అస్త్రం జనగామ** చెరుకూరి మౌనిక యాదవ్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లకు వార్డుమెంబర్ లకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు ప్రజా సేవలో మరెన్నో నూతన అధ్యాయాలు లిఖించాలని గ్రామ అభివృద్ధికి దోహదపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడిన లంకమల్లారం సర్పంచ్

**పూనెం రమేష్**

**?గ్రామపంచాయితీలో సొంతంగా వీధి లైట్లు ఏర్పాటు**

**?హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం లంకమల్లారం గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో వార్డులతో సహా సర్పంచ్ పదవిని కైవసం చేసుకొని ఆ పంచాయితీ లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల సైతం తిరుగు లేని విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ రోజు గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ప్రజలకు కోరిక మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజా సేవే తన లక్షంగా సర్పంచు పూనెం రమేష్ తన సొంత ఖర్చులతో గ్రామ పంచాయితీలో వీధి లైట్లు వేయించడం జరిగింది. సర్పంచుగా గెలుపొందిన సందర్భంగా అంధకారంలో ఉన్న పంచాయితీలో వెలుగులు వేదజల్లాలని, కారుచీకటిలో మగ్గుతున్న ప్రజలకు వెలుతూరు పంచాలని ఈ యొక్క నిర్ణయం తీసుకోవడంతో స్థానిక గ్రామస్తులు, ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ.. ముందు ముందు రోజుల్లో మరెన్నో మంచి పనులు చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గనిబోయిన సుధీర్, ములకల సుధీర్, పాయం రవి చంటి, నరేష్, మొదలగు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలి ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి..

**కుంజ శ్రావణ్ కుమార్ రాజా ప్రమాణ స్వీకార సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు..**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** పగిడేరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రజల విశ్వాసాన్ని చూర గోణాలని ప్రజలకు ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం పగిడేరు పంచాయతీలో బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం సర్పంచ్ గా గెలిచిన కుంజా శ్రావణ్ కుమార్ రాజా ప్రమాణ స్వీకారం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ రాజా మరియు ఉప సర్పంచ్ గువ్వా రాంబాబు వార్డు సభ్యులకు అడుగడుగున ప్రజలు నిరాజనం పలికారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణ స్వీకారం అనంతరం శాంతినగర్, గొల్ల కొత్తూరు వరకు, పగడేరు ఎస్టి కాలనీలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కామ్రేడ్ కృష్ణకుమారి స్తూపం వద్ద జరిగిన బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ మాజీ పగిడేరు సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందంజలో ఉండేవారని అన్నారు. కృష్ణకుమారి ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం పరితపించే వారిని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే ప్రజల విశ్వాసాన్ని చోర గుణాలని సూచించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో రాజీలేని పోరాటాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అట్టడుగు పేదలను గుర్తించి అందరికి సమన్వయం జరిగే విధంగా చూడాలన్నారు. ఎంత విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని కొమ్ము చేయకుండా ప్రజల హక్కులను కాపాడడంలో రాజీలేని ఉద్యమాలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గద్దల శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కుంజా రాజు, బిఆర్ఎస్ నాయకులు దామల్ల దయాకర్, వేర్పుల సురేష్, పప్పుల ప్రసాద్, కుమ్మరి చిరంజీవి, కుంజా వరదయ్య,





తెల్లం పకీరు, గార బుచ్చి రాములు, బేతమల్ల సుందర్, గంగరాజు, హమాలి సంఘం నాయకులు సోమిరెడ్డి , కోంద్రు గౌరీ. టేకుల సత్యవతి ,సారిక, కుంజ నరసయ్య, తాటి నరసింహారావు, బూర్గుల యాకయ్య, రెంటాల నర్సయ్య, పాపారావు, సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల ప్రమంతంగా ఉండాలి.

**కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్**

**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** మారుతున్న కాలంతో పాటు సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు సాంకేతికత పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని కల్లూర్ ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు. సోమవారం ఏన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగిన తర్వాత సామాన్యులను లక్ష్యంగా చేసుకుని సైబర్ ముఠాలు దోచుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంక్ అధికారులమంటూ వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు, లేదా ఓటీపీ లు ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. ఆన్‌లైన్ లో తక్కువ ధరకే వస్తువులు ఇస్తామని, లాటరీలు తగిలాయని వచ్చే మెసేజ్‌లలోని లింకులను క్లిక్ చేయవద్దని కోరారు.ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఎవరైనా సైబర్ మోసానికి గురై ఆర్థికంగా నష్టపోతే, ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ అధికారిక టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని ఆమె తెలిపారు. బాధితులు మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే, నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన సొమ్మును స్తంభింపజేసి, తిరిగి బాధితులకు అందేలా చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ?ఈ కార్యక్రమంలో సీఐ ముత్తిలింగం, ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, అనుమానాస్పద లింకులు లేదా కాల్స్ వస్తే పోలీసుల



దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీరా సురేష్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజల ఆరోగ్యానికి ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా

**రంపచోడవరం లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన నారా భువనేశ్వరి**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి:** ఏజెన్సీ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఆదివారం రంపచోడవరం సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, జీఎస్ఎల్ జీఎస్ఆర్ ఆసుపత్రుల సహకారంతో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని నారా భువనేశ్వరి ఘనంగా ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు హాజరై రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 1997 నుంచే సేవా పయనం భువనేశ్వరి ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో 1997లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను స్థాపించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ట్రస్ట్ ద్వారా ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 16,360 మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి, సుమారు 22.60 లక్షల మందికి, దాదాపు రూ.22 కోట్ల వ్యయంతో వైద్య సేవలు అందించినట్లు వెల్లడించారు. అలాగే 'సంజీవని' కార్యక్రమం ద్వారా 2,180 క్యాంపులు నిర్వహించి నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. బ్లడ్ బ్యాంకులు అత్యవసర సేవలు ట్రస్ట్ ద్వారా నాలుగు బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేసి, ఇప్పటివరకు 5 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించి అవసరమైన రోగులకు అందించినట్లు చెప్పారు. దాతల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందరికీ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన ప్రాంతానికి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం శిరీష దేవి రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉందని, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్టీఆర్ గారి హయాంలో గిరిజన రైతులకు జీడి, మామిడి తోటలు వేయించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమైందని, పక్కా ఇళ్లు, రూ.2 బియ్యం పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి విచ్చేసిన నారా భువనేశ్వరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరద బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండ వంతల రాజేశ్వరి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదలు వచ్చిన ప్రతిసారి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బాధితులకు నిత్యావసర సరుకులు, సహాయక సేవలు అందించిన తీరు అభినందనీయమన్నారు. విగ్రహానికి నివాళులు క్యాంప్ పరిశీలన నారా భువనేశ్వరి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మెగా వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పోలియో చుక్కలు భోజన, త్రాగునీటి సదుపాయం ఐదేళ్లలోపు చిన్నారులకు



భువనేశ్వరి చేతుల మీదుగా పోలియో చుక్కలు వేయించారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన, త్రాగునీటి సదుపాయం కల్పించారు. భద్రత, ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి మాజీ డీజీపీ రాజేంద్ర కుమార్, సీసీఓ గోపి శిబిర ఏర్పాట్లను పర్యవేక్షించారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కు లక్ష విరాళం రంపచోడవరం వాస్తవ్యులు వాలంటరీ కందుల సాయి దంపతులు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కు రూ.లక్ష విరాళం చెక్కును నారా భువనేశ్వరి కి అందజేశారు. ఈ మెగా వైద్య శిబిరానికి 11 మండలాల నుంచి భారీ సంఖ్యలో రోగులు, అభిమానులు హాజరయ్యారు. కార్యక్రమంలో గోరంట్ల బాల రమేష్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గోరంట్ల రఘు, రవి రామ్ కిరణ్, ఏపీవో జనరల్ డీఎస్పీ రమణ, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సరిత, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో పాడేరు విద్యార్థుల సత్తా

**15 మంది పాల్గొని 20 పతకాలు సాధించిన గిరిజన క్రీడాకారులు**

**డీఎస్పీ షేక్ షాభాజ్ అహ్మద్ అభినందనలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతానికి చెందిన కరాటే విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో డిసెంబర్ 21 (ఆదివారం) న విక్టరీ షాటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో పాడేరు మండలానికి చెందిన విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. ఈ పోటీల్లో ముంచంగిపుట్టు బాయ్స్ 1 పాఠశాల, పాడేరు సెయింట్ ఆంథోనీస్ స్కూల్ కు చెందిన మొత్తం 15 మంది విద్యార్థులు పాల్గొని కుమిటే, కాటా విభాగాల్లో మొత్తం 20 పతకాలు సాధించడం విశేషం. పతకాల వివరాలు: గోల్డ్ మెడల్స్ : 7 సిల్వర్ మెడల్స్ : 5 బ్రాంజ్ మెడల్స్ : 8 ఈ విజయంతో గిరిజన ప్రాంతాల క్రీడాకారులు కూడా జాతీయ స్థాయిలో పోటీ పడగలరని మరోసారి నిరూపించారు. డీఎస్పీ ప్రత్యేక అభినందనలు జాతీయ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను పాడేరు డి.ఎస్.పి. షేక్ షాభాజ్ అహ్మద్ స్వయంగా ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి సాధించిన ఈ



విజయం మరింత ఉన్నత స్థాయికి దారి తీస్తుందని విద్యార్థులను ప్రోత్సహించారు. శిక్షకుల పాత్ర కీలకం ఈ విజయాలపై పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండు రాజు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, కఠిన సాధన ఫలితంగానే ఈ పతకాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్లు కె. సురేష్, సూరప్రకాష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. గిరిజన క్రీడాకారులకు ప్రేరణ ఈ విజయం పాడేరు మండలంతో పాటు అల్లూరి జిల్లా యువతకు ప్రేరణగా

## ఏన్కూరు మండలంలో నూతన సర్పంచులకు అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు వైరా నియోజకవర్గ బానోత్ మంజుల మదన్ లాల్





**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** ఏన్కూరు మండలంలోని శ్రీరామగిరి, కేసుపల్లి, తిమ్మారావుపేట అక్కినాపురం తండా మేడిపల్లి గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల మదన్ లాల్ హాజరై వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మరియు పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోత్ మంజుల మదన్ లాల్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షిస్తూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## జిల్లాలో మొదటి విడత గా1,29,959 మంది పిల్లలకు పోలిచుక్కలు.



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** పాడేరు మండలం, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనూజ రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలువేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్హులైన 0-5 సంవత్సరాల 1,29,959 మంది చిన్నారులను పోలియో వ్యాక్సీన్ వేయవలసి ఉండగా ఈ రోజు జిల్లా లో పోలియో బుత్ కేంద్రంలో 1,12,839 మంది చిన్నారులకు మొదటి రోజు పోలియో చుక్కలు అందించడం జరిగిందని, వివిధ కారణాల వలన పోలియో చుక్కలు పొందని చిన్నరులకు రేపు అనగా 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వార పోలియో చుక్కలు అందించి వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో మినుములురు పి.హెచ్.సి వైద్యాధికారి డా. వి సాయిశ్రీ,ఏ ఎన్ ఏం లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## రెండోసారి సర్పంచ్ గా కొడుగూటి ప్రవీణ్ ప్రమాణస్వీకారం.....

**శాలపల్లి ఇందిరానగర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం..**

**గ్రామ ఉప సర్పంచ్ గా జడల అశోక్ మరియు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం**

**సర్పంచ్ కు మరియు ఉపసర్పంచ్ కు శుభాకాంక్షలు , అభినందనలు .**

**సామాన్యుడి అస్త్రం తెలుగు దిన పత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి గుట్ల అఖిల్ వంశీ.**





**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ కొడుగూటి ప్రవీణ్ మరియు ఉపసర్పంచ్ జడల అశోక్ కు సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి గుట్ల అఖిల్ వంశీ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కొడుగూటి ప్రవీణ్ రెండోసారి సర్పంచిగా ఎన్నుకోవడం పట్ల తను చేసినటువంటి అభివృద్ధి కారక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజల్లో కలిసే ఒక్క బిడ్డగా తన నడవడికను కొనసాగిస్తూ ప్రజల్లో మెప్పుపొందడమే ఈ గెలుపు కు ఉదాహరణ అని తెలిపారు . నిత్యం గ్రామ ప్రజల కోసం తపనపడే బిడ్డగా ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పరిపాలించడం.చిన్న పెద్ద అని వయసు తేడాలేకుండా కలుపుగోలు తనంతో అందరిలో కలిసిపోయే గుణమున్న నాయకుడు సర్పంచ్ గా మా గ్రామానికి దొరకడం చాలా అదృష్టమని గ్రామ ప్రజలు ఒక నాయకుడి ల చూడకుండా ప్రతి ఇంటి లో ఒక పెద్ద కొడుకుగా చూస్తూ ఈ రోజు జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ బిడ్డ ప్రమాణస్వీకారం చేస్తున్నాడని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాలకవర్గం సభ్యులు మరియు యువకులు మహిళలు పాల్గొన్నారు .




## ఫన్నీగా శర్వానంద్ కొత్త మూవీ టీజర్

గత కొన్నేళ్లుగా సరైన హిట్ అనేదే లేక ఇబ్బంది పడుతున్న తెలుగు హీరో శర్వానంద్.. ల్యాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'నారీ నారీ నడుమ మురారి' పేరుతో తీసిన సినిమా.. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. తాజాగా టీజర్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర నిర్మించారు. టీజర్ చూస్తుంటే కామెడీ బాగానే ఉంది. విజువల్స్, మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా అనిపించాయి. కాకపోతే సంయుక్త, నరేశ్, సునీల్ డబ్బింగ్ ఏదో తేడాగా అనిపించింది. ఆఫీస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించిన హీరో, హీరోయిన్‌తో పెళ్లికి సిద్ధమవుతాడు. కానీ ఇతడి టీమ్ లీడర్‌గా మరో హీరోయిన్ వస్తుంది. ఈమెకి హీరోకి గతంలో లవ్ స్టోరీ ఉంటుంది. మరి ఇద్దరు హీరోయిన్లలో హీరో ఎవరిని పెళ్లి చేసుకున్నాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. సంక్రాంతి బరిలో దీనితో పాటు చాలా సినిమాలు ఉన్నాయి. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్' రానుంది. ఇదే రోజున తమిళ డబ్బింగ్ మూవీ 'జననాయగణ్' పోటీలో ఉంది. 10వ తేదీన మరో తమిళ డబ్బింగ్ సినిమా 'పరాశక్తి' విడుదల కానుంది. 12వ తేదీన 'చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' రిలీజ్ కానున్నాయి. మరి వీటితో పోటీపడి శర్వా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి?

### అగ్రెసివ్‌గా రష్మిక మందన్నా.. మైసా ఫస్ట్ గ్లింప్స్ వచ్చేస్తుంది




కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో ఘుఙఅఅనతీఝ్రాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

## ప్రభాస్ సలార్ మేనియాకు రెండేళ్లు..

### సీక్వెల్ కోసం వెయిటింగ్ ఇక్కడ!




బాహుబలి ఫ్రాంచైజీ తర్వాత ప్రభాస్ కెరీర్‌లోవన్ ఆఫ్ ది బెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిలిచే చిత్రం సలార్ కేజీఎఫ్ ఫేం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఫ్రాంచైజీగా వస్తున్న విషయం తెలిసిందే. 2023 డిసెంబర్ 22న థియేటర్లలో విడుదలైన బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. మరోవైపు సలార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కాగా సలార్ మేనియా మొదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. సలార్ 2 నా బెస్ట్ వర్క్‌లో ఒకటిగా నిలుస్తుందని ఓ ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ చెప్పడంతో.. పార్ట్ 2పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. నేటికి అన్‌స్టాపబుల్‌గా మూవీ లవర్స్‌లో సలార్ స్పిరిట్ కొనసాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సలార్ 2 (శౌర్యాంగపర్వం) వార్ త్వరలోనే మొదలు కానుందని వార్తలు వస్తుండగా.. సలార్ 2 సీక్వెల్ అప్‌డేట్ కోసం వెయిటింగ్ ఇక్కడ.. క్లారిటీ ఇవ్వండి అంటూ మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనే దానిపై మాత్రం మేకర్స్ ఇప్పటిదాకా ఏం హింట్ ఇవ్వకుండాసైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. మరి సలార్ రెండేళ్లు పూర్తయిన సందర్భంగానైనా సీక్వెల్‌పై ఏదైనా ప్రకటన చేస్తారేమో చూడాలి. సలార్ హిందీ వెర్షన్ టెలివిజన్ ప్రీమియర్- 2024 జాబితాలో 30 మిలియన్లకుపైగా వ్యూయర్స్‌తో టాప్ 3 స్థానంలో నిలిచింది. మరోవైపు డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో గత ఎనిమిది నెలల నుంచి టాప్ 10లో ట్రెండింగ్‌లో నిలిచింది. సలార్ మరోవైపు 2024 జులై 5న జపనీస్ భాషలో విడుదలైంది. సలార్ జపనీస్ వెర్షన్ ఎబశ్రీబ జీఝుజూఖఅ లో స్ట్రీమింగ్ అవుతోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగాడ జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ , బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించారు.

# యంగ్ ఇండియాకు ఏమైంది..

# తుది సమరాల్లో ఏమిటీ తడబాటు?

డిసెంబర్ 21న జరిగిన అండర్-19 ఆసియా కప్ 2025 ఫైనల్లో యంగ్ ఇండియా పాకిస్తాన్ చేతిలో 191 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలై, భారత క్రికెట్ అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ టోర్నీ ఫైనల్ వరకు అజేయ జట్టుగా నిలిచిన భారత్.. తుది మెట్టుపై బోల్తా పడటాన్ని, అందులోనూ పాక్ చేతిలో ఓడిపోవడాన్ని సగటు భారతీయుడు జీర్ణించుకోలేకపోతున్నాడు. అంతవరకు తిరుగులేని శక్తిగా కనిపించిన భారత్.. అమీతుమీ పోరులో ఎందుకలా చతికిలబడిందని అంతా లెక్కలేసుకుంటున్నారు. కారణాలు ఏంటని విశ్లేషిస్తే.. ఒత్తిడే ప్రధాన కారణంగా తెలుస్తుంది. అయినా యువ భారత జట్టుకు ఆసియా కప్ ఫైనల్లో ఒత్తిడికి చిత్తవడం ఇది కొత్తేమీ కాదు. గత ఎడిషన్ ఫైనల్లోనూ బంగ్లాదేశ్ చేతిలో ఇలానే చిత్తైంది. స్టార్ ప్లేయర్లకు ఏమాత్రం తీసిపోని టాలెంట్ ఉన్న ఆటగాళ్లు ఉన్నా.. ఎందుకో యంగ్ ఇండియాకు ఫైనల్ ఫోబియా పట్టుకుంది. ఒత్తిడి మినహా కారణాలేమీ కనబడటం లేదు. ఎందుకంత ఒత్తిడా అన్ని పరిశీలిస్తే.. తాజా ఉదంతంలో (2025 ఎడిషన్ ఫైనల్లో) భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకొని భారీ స్కోర్ సమర్పించుకోవడం కారణంగా తెలుస్తుంది. అలాగని బౌలింగ్ విభాగం బాగా లేదా అని చూస్తే అదీ లేదు. హెనిల్ పటేల్, దీపేశ్ దేవేంద్రన్ లాంటి సీనియర్ స్థాయి మీడియం పేసర్లు.. కనిష్క్ చౌహాన్, ఖిలన్ పటేల్ లాంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. పిచ్ నుంచి సరైన సహకారం లభించకపోవడం భారత్ భారీ స్కోర్ సమర్పించుకోవడానికి



కారణమని తెలుస్తుంది. భారత కెప్టెన్ ఆయుశ్ మాత్రే టాస్ గెలిచినా పిచ్‌ను అంచనా వేయడంలో విఫలమయ్యాడని టాక్ వినిపిస్తుంది. ఇదే భారత్ కొంపముంచిదని అనిపిస్తుంది. పిచ్ నుంచి సహకారం లభించకపోయినా భారత బౌలర్లు చివరి ఓవర్లలో పుంజుకున్నారు. ఓ దశలో పాక్ 400 స్కోర్ దాటేలా కనిపించినా 347 పరుగులకే పరిమితం చేయగలిగారు. భారీ లక్ష్య ఛేదనను సైతం భారత్ ఆత్మవిశ్వాసంతోనే ప్రారంభించింది. తొలి బంతినే చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ సిక్సర్‌గా మలిచి పాక్ శిబిరంలో ఆందోళన రేకెత్తించాడు. ఇక్కడే పాక్ బౌలర్లు మైండ్ గేమ్ మొదలుపెట్టారు. భారత బ్యాటర్లను, ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీని బంతితో కట్టడి చేయలేమని తెలిసి నోటికి పని చెప్పారు. పదేపదే కెప్టెన్ ఆయుశ్ మాత్రే, వైభవ్ సూర్యవంశీని మాటలతో, దురుసు ప్రవర్తనతో రెచ్చగొట్టారు.

దీంతో ఏకాగ్రత కోల్పోయిన యంగ్ ఇండియా బ్యాటర్లు వరుస పెట్టి వికెట్లు పారేసుకొని పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత ఓటమి తొలి 10 ఓవర్లలోనే ఖరారైపోయింది. టాప్-5 ప్లేయర్లు 9.4 ఓవర్లలో 68 పరుగులకే ఔటైపోయారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఏదో ఆడాలని ఆడటంతో భారత్ 150 పరుగుల మార్కునైనా దాటగలిగింది.

మొత్తంగా చూస్తే.. నిన్నటి రోజున భారత్‌కు ఏదీ కలిసి రాలేదు. పిచ్‌ను అంచనా వేయడం నుంచి పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్ వలలో పడటం, అలాగే ఒత్తిడి లోనవడం వంటివి జరిగిపోయాయి. ఈ టోర్నీలో అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉండిన వైభవ్ సూర్యవంశీ, అభిగ్యాన్ కుందు అంతిమ పోరులో సత్తా చాటలేకపోవడం భారత ఓటమికి మరో కారణం. గ్రూప్ దశలో పాకిస్తాన్‌ను చిత్తు చేసిన యంగ్ ఇండియా అదే విశ్వాసాన్ని తుది సమరంలో కొనసాగించలేకపోవడం ఇంకో కారణం. అంతిమంగా భారత్ అన్ని విధాల అర్హమైన ఆసియా కప్ టైటిల్‌ను కోల్పోవాల్సి వచ్చింది. వరుసగా రెండు ఎడిషన్లలో ఫైనల్స్ వరకు వచ్చి ఓడిపోవడం భారత క్రికెట్ అభిమానులకు చాలా బాధ కలిగిస్తుంది. ఈ టోర్నీ చరిత్ర చూస్తే.. భారత్ అత్యంత విజయవంతమైన జట్టుగా ఉంది. ఇప్పటివరకు 12 ఎడిషన్లు జరగ్గా భారత్ 8 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. చివరిగా 2021 ఎడిషన్‌లో టైటిల్ సాధించింది. ఆ ఎడిషన్ ఫైనల్లో శ్రీలంకను చిత్తుగా ఓడించి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది.

## ఇంగ్లండ్ ఓడినా.. 'ఆసీస్' చెత్త జట్టు.. ఇప్పటికీ అదే మాట అంటాను!

ఇంగ్లండ్‌కు మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. ప్రతిష్టాత్మకదయాషెస్ సిరీస్‌ను వరుసగా రెండోసారి ఆస్ట్రేలియాకు కోల్పోయింది. సొంతగడ్డపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన కంగారూలు... మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సిరీస్‌ను చేజిక్కించుకున్నారు. దీంతో ఇంగ్లండ్ బిక్కముఖం వేయాల్సి వచ్చింది.



**సంపూర్ణ ఆధిపత్యం**

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లలో ఇంగ్లండ్‌పై సంపూర్ణ ఆధిపత్యంతో గెలిచిన ఆసీస్.. మూడో టెస్టులోనూ దుమ్ములేపింది. అడిలైడ్ వేదికగా ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ 82 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. ఆసీస్ విధించిన 435 పరుగుల విజయలక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 207/6తో చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్... చివరకు 102.5 ఓవర్లలో 352 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇక 2011 నుంచి సొంతగడ్డపై 'యాషెస్' సిరీస్ కోల్పోని కంగారూలు... ఈసారి కూడా పూర్తి ఆధిపత్యం కనబర్చగా... అప్పటి నుంచి కనీసం ఒక్క మ్యాచ్‌లో అయినా విజయం సాధించాలనుకుంటున్న ఇంగ్లండ్ జట్టుకు మరోసారి నిరాశ తప్పలేదు.

**చెలరేగిన బౌలర్లు**

ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ (83 బంతుల్లో 60; 7 ఫోర్లు, 2 సిక్సలు) కాస్త పోరాడగా... అతడికి విల్ జాక్స్ (137 బంతుల్లో 47; 3 ఫోర్లు), బ్రైడన్ కార్స్(64 బంతుల్లో 39 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు.

## స్పోర్ట్స్

### స్నికోమీటర్ చిరాకు తెప్పిస్తోంది.. డీఆర్‌ఎస్ లోపాల్ని వెంటనే సరిచేయండి!




ఈమధ్య కాలంలో డీఆర్ఎస్ వ్యవస్థపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా యాషెస్ సిరీస్ మూడో టెస్టులోనూ డీఆర్ఎస్‌లోని స్నికోమీటర్ లోపాలు స్పష్టంగా కనిపించాయి. అడిలైడ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు సందర్భాల్లో అంపైర్ నిర్ణయాన్ని సవాల్ చేయగా ఆతిథ్య జట్టుకే అనుకూలంగా నిర్ణయం వచ్చింది. దాంతో.. ఇంగ్లండ్ ఆటగాళ్లు అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఐసీసీకి కీలక విజ్ఞప్తి చేశాడు. డీఆర్ఎస్ వ్యవస్థలోని లోపాలను సరి చేయాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిని కోరాడు. 'డిసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది లోపభూయిష్టంగా ఉంది. ప్రేక్షకులకు, అధికారులకు, బ్రాడ్‌కాస్టర్లకు ఈ నియమం చిరాకు తెప్పిస్తోంది. డీఆర్ఎస్‌పై నా అభిప్రాయం చెప్పదలచుకున్నాను. ఈ వ్యవస్థను మ్యాచ్ అధికారులు ఉపయోగిస్తారు. అలాంటప్పుడు ఐసీసీ ఎందుకు డబ్బులు చెల్లించాలి. అన్ని బోర్డులకు ఒక్కరే ఈ సిస్టమ్‌ను ఎందుకు అందించడం లేదు. ఐసీసీ టోర్నీలతో పాటు అన్ని సిరీస్‌లకు ఒకేరకమైన సాంకేతికతను ఎందుకు ఉపయోగించడం లేదు. ఒకవేళ అన్నింటా ఒకే టెక్నాలజీ ఉపయోగిస్తే గందరగోళం తగ్గుతుంది. అంతేకాదు ఎవరికీ చిరాకు పడరు అని ఐసీసీకి స్టార్క్ విన్నవించాడు. ఏకీకృత వ్యవస్థను తీసుకురావాలని సూచించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఇకనైనా ఐసీసీ ఉత్తమమైన డీఆర్ఎస్ వ్యవస్థను తీసుకురావాలి' అని వాన్ సూచించాడు.

**అసలేం జరిగిందంటే..**

తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీని అంపైర్ ఔటిచ్చాడు. అయితే.. రివ్యూ తీసుకొని బతికిపోయిన ఆసీస్ వికెట్ కీపర్ ఏకంగా సెంచరీతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లోనూ డీఆర్ఎస్ నిర్ణయం ఆసీస్‌కు అనుకూలంగా వచ్చింది. బ్యాట్, బంతి మధ్య దూరం ఉన్నట్టు కనిపిస్తున్నా సరే స్నికోమీటర్ మాత్రం బంతి ఎడ్జ్ తీసుకున్నట్టు చూపించింది. దాంతో.. ఇంగ్లండ్ బ్యాటర్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో 81 పరుగుల తేడాతో గెలుపొందిన ఆతిథ్య జట్టు 3-0తో సిరీస్ పట్టేసింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.